స్టేషన్ కన్సల్టెటివ్ కమిటీ మెంబర్‌గా కుమార్ నియామకం

ఐరాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలోని పూతలపట్టు రైల్వే స్టేషన్ కన్సల్టె టివ్ కమిటీ మెంబర్‌గా మండల బిజెపీ అధ్యక్షుడు ఎం.కుమార్‌ను నియమిస్తూ దక్షిణమధ్య రైల్వే గుంతకల్ డివిజన్ అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల బిజెపీ అధ్యక్షుడిగా పార్టీ అబివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈపదవిలో పార్టీ నియమించింది. తన నియామకానికి సహకరించిన దక్షిణమధ్య రైల్వే అధికారులకు, మంత్రి అశ్విన్ వైష్ణవి, బిజెపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎస్.జగదీశ్వరనాయుడు, కెవి.చంద్రమోహన్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నలుగురు పేకాటరాయుళ్ళు అరెస్ట్!

తవణంపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని ఎగువ తడకర గ్రామపంచాయతీ బాపినాయుడుపల్లె గ్రామం వద్ద పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను గురువారం అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు స్థానిక ఎస్సై పివి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు బాపినాయుడుపల్లె గ్రామ సమీపంలోని డి.సోమశేఖర్ బీడు భూమిలో మంగతాయి(లోపల-బయట) పేకాట ఆడుతుండగా సిబ్బందితో కలసి దాడి చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 7,100 రూపాయలను పేకాట ముక్కలను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఐరాల క్రీడాకారుడు

ఐరాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సీనియర్ మీట్ పోటీలలో ఐరాలకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ ప్రెసిడెంట్, సెక్రటరీలు జనార్దన్ యాదవ్, రమేష్, ఐరాల ప్రభుత్వ జూనియర్ కళాశాల పీడీ దేవాలు తెలిపారు.ఈనెల 26 నుండి 28 వరకు ఔరంగాబాద్‌లో జరిగే జాతీయస్థాయి సీనియర్ పోటీలలో భరత్ పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు చెందిన భరత్‌ను పలువురు అభినందించారు.

ప్రతిభ కనిబరిచిన విద్యార్థులకు ప్రోత్సహ బహుమతులు

వెదురుకుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

సైన్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహ బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సైన్స్ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు జ్యోష్న రైటింగ్ ప్యాడ్స్‌ను సొంత ఖర్చుతో అందించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెల్లగుండ్లపల్లెలో పోలీసుల పల్లె నిద్ర

తవణంపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మండలంలోని తెల్లగుండ్లపల్లె గ్రామంలో పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తెల్లగుండ్లపల్లె గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంను నిర్వహించారు. ఇందులో భాగంగా చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డి, స్థానిక ఎస్సై పివి.సుధాకర్‌రెడ్డిలు తమ సిబ్బందితో కలసి గ్రామాన్ని సందర్శించారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమై రానున్న శాసనసబ ఎన్నికలకు సంభందించి, సైబర్ నేరాల గురించి, దిశ యాప్ ముఖ్య ఉద్దేశ్యం గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కఱూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలని సూచించారు.అనంతరం గ్రామంలో పల్లె నిద్రచేశారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణంకు మున్సిపల్ ఛైర్మన్‌చే భూమిపూజ

కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధి డికెపల్లి ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించే శ్రీ ఊరి గంగమాంబ ఆలయ నిర్మాణ పనులకు గాను గురువారం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణంకు తనవంతు సహాయ సహకారాలు అందించడంతో పాటు అండగా ఉంటాన న్నారు. పార్టీలకతీతంగా గ్రామస్తులు ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, కౌన్సిలర్ విజయ్, ఊరిగౌడు మునికృష్ణ, 11వ వార్డు ఇన్‌చార్జ్ టికె ప్రభాకర్, సేవాదళ్ అధ్యక్షుడు టికె చంద్ర, మాధవన్, దేవా, కుమార్, పూజారి నరసింహులు, ప్రజలు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా చౌకదుకాణం నిర్వహణ!

కుప్పంరూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలోని వసనాడు గ్రామంలో మహిళా సమాఖ్యలో విఎఓగా పనిచేస్తున్న మునిరత్నమ్మ అదే గ్రామంలో డీలరుగా సైతం వ్యవహరిస్తుండడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు నిబంధనలకు విరుద్ధంగా ఆమె విధుల్లో కొనసాగుతుండ డంతో పాటు గ్రామస్తులు, సంఘసభ్యులతో దురుసుగా వ్యవహరిస్తోందని గ్రామస్తులు వాపోయారు. సంఘ సభ్యులఅవసరాలకు రుణాలు సైతం అందించక తన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు. ఈమేరకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.

మోకాళ్లపై కూర్చుని అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

కుప్పంరూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త : తమ డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. బస్టాండులో మానవహారం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులు అందించాలన్నారు. అలాగే అర్హత కలిగిన ఆయాలకు పదోన్నతులు కల్పించడంతో పాటు మినీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా మార్చాలనిడిమాండ్‌చేశారు.తమ డిమాండ్లు పరిష్కారమయ్యేదాకా సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్ కన్సల్టెటివ్ కమిటీ మెంబర్‌గా బాలచంద్ర

తవణంపల్లె, డిసెంబర్ 14 ప్రభాతవార్త: గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలోని దామల్‌చెరువు రైల్వే స్టేషన్ కన్సల్టె టివ్ కమిటీ మెంబర్‌గా మండలంలోని జొన్నగురకల గ్రామానికి చెందిన ఎస్.బాలచంద్రను నియమిస్తూ దక్షిణమధ్య రైల్వే గుంతకల్ డివిజన్ అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల బిజెపీ ప్రధాన కార్యదర్శిగా వున్న ఈయన పార్టీ అబివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈపదవిలో పార్టీ నియమించింది.తన నియామకానికి సహకరించిన దక్షిణమధ్య రైల్వే అధికారులకు, మంత్రి అశ్విన్ వైష్ణవి, బిజెపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎస్.జగదీశ్వరనాయుడు, కెవి.చంద్రమోహన్‌లకు బాలచంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

పేదల సంక్షమమే కేంద్రప్రభుత్వ ధ్యేయం

ఐరాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త: పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీఓ నాగరాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులందరికి ఈపథకాలు అందించేందుకు వీలుగా మండలంలోని పొలకల, కామినాయనిపల్లె గ్రామపంచా యతీల్లో గురువారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రత్యేక వాహనం డిస్‌ప్లే ద్వారా వివరిస్తూ అర్హులైన అబ్దిదారులకు ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్‌లు, ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపీ జిల్లా ఉపాధ్యక్షుడు కెవి.చంద్రమోహన్, పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌చార్జి భానుప్రకాష్, మండల అధ్యక్షుడు ఎం.కుమార్, నాయకులు ఆదినారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ అభిలాష్, జిల్లా ఎస్సీ మోర్చాకోశాధికారిశ్రీనివాసులులతోపాటు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి : జడ్పీటీ సిఇఓ

చౌడేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెబాట పట్టినందును ఆయా కేంద్రాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి ఎంపిడిఓ సుధాకర్‌కు సూచించారు. గురువారం స్థానిక పరిపాలనా భవనంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసారు. జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్షా పథకం, వైఎస్సార్ గృహనిర్మాణ పథకం వంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన వారందరికీ సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కార్యాలయంలోని పలు రికార్డులు తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేసారు. ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుంగనూరు ప్రశాంతతకు భంగం కల్గించద్దు : కళ్యాణ్‌భరత్

చౌడేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

ప్రశాంతతకు మారుపేరుగా వున్న పుంగనూరులో అలజడి సృష్టించరాదని హెచ్‌డిఎస్ ఛేర్మన్ కె.కళ్యాణ్‌భరత్ బిసివై వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రయాదవ్‌నుద్దేశించి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలు అహర్నిశలూ శ్రమిస్తున్నారనీ, అలాంటి వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రామచంద్రయాదవ్‌కు తగదన్నారు. జిల్లా వైకాపా సేవాదళ్ కార్యదర్శి హరీష్‌రాయల్, ఎంపిటీసీ తొండా శ్రీరాములు, రైతు నాయకుడు వెంకట్రెడ్డి, జయచంద్ర, కృష్ణారెడ్డి, మధురెడ్డి తదితరులు హాజరయ్యారు.

చౌడేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం వినతి

చౌడేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన చౌడేపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని కోరినట్లు రాజంపేట, చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ తెలి పారు. గురువారం ఈ మేరకు విజయవాడలోని ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నివాసంలో కలసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాముఖ్యతను వివరించానన్నారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించార న్నారు. అనంతరం ఎంపిని పుష్పంగుచ్ఛంతో సత్కరించారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

చౌడేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆసంఘ జిల్లా నాయకురాలు అనూరాధా కోరారు. ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం 15న చిత్తూరులో తలపెట్టిన వంటావార్పు, మహాధర్నాకు సంఘీభావంగా స్థానిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి పవన్‌కుమార్‌కు వినతిపత్రమంది, నిరసన వ్యక్తం చేసారు. తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కారం కోసం తలపెట్టిన చిత్తూరు మహాధర్నాను విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. శాంతమ్మ, యశోద, సుజాత, అనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

అగ్ని,విద్యుత్ ప్రమాదాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కుప్పం ఫైర్ అధికారి ప్రవీణ్‌కుమార్ సూచించారు. గురువారం స్థానిక ఐఆర్ఎం కాలేజ్‌లో డిగ్రీ, ఇంటర్ విద్యార్తులకు అగ్నిప్రమాదాల తీరు, నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదాలబారి నుంచి రక్షించుకునే తీరును వివరించారు. కళాశాల ఛైర్మన్ బిఎం దయానిధి మాట్లాడుతూ విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించడం పట్ల ఫైర్ సిబ్బందిని అభినందించారు. ఈసందర్భంగా ప్రమాదాల నివారణ కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులు శ్రావణి, శ్వేతశ్రీ, జనార్ధన్, పృధ్వీరాజ్‌లకు కళాశాల డైరెక్టర్ డా॥ మధుసూధన్‌రెడ్డి బహు మతులు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

అంగన్‌వాడి సిబ్బంది డిమాండ్లను పరిష్కరిస్తాం

-డాక్టర్ మస్తాన్ చార్ట్ ట్రస్ట్ చైర్మన్ మస్తాన్ యాదవ్

వెంకటగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ సిబ్బంది డిమాండ్లను పరిష్కరిస్తా మని సీనియర్ టిడిపి నేత, మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మస్తాన్ యాదవ్ తెలిపారు. వెంకటగిరి సిడిపిఓ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న అంగన్‌వాడి వర్కర్లకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. అంగన్‌వాడి సిబ్బందికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. తన వంతు సహాయ సహకారాలు అంగన్వాడికి సిబ్బందికి అందజేస్తానన్నారు. తన వంతు వైద్య సేవలు కూడా అంగన్‌వాడి సిబ్బందికి అందజేస్తామన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు మురళి నాయుడు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే హయాంలో అభివృద్ధి శూన్యం

వెంకటగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

కురుగొండ్ల రామకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రాయి దేవిక చౌదరి తెలిపారు. దేవికా చౌదరికి పదవి ఇప్పించినందుకు వెంకటగిరిలోని నేదురుమల్లి భవనంలో రామ్ కుమార్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కురుగొండ్ల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొందరికే మేలు చేశారని విమర్శించారు. ఆయనకు వైసిపిని విమర్శించే అర్హత లేదన్నారు.పలువురు దేవిక చౌదరిని సత్కరించారు. సమావేశాల్లో నెల్లూరు రీజియన్ మాజీ ఆర్టీసీ చైర్మన్ శంకర్ రెడ్డి, వైసిపి నేతలు లక్కమనేని కోటేశ్వరరావు, రాంబాబు, వెంకటకృష్ణ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది:తహశీల్దార్

బాలాయపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

తుఫాన్ బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తహశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఊట్లపల్లి ఎస్టీ కాలనీలో తుఫాను బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి 2000 చొప్పున నగదును పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను బాధితులకు నగదుతో పాటు నిత్యవసర సరుకులు కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. తుఫాను బాధితులకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్ బాబు, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, వీఆర్ఓ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ పథకం పనులపై బహిరంగ నివేదిక సభ

బాలాయపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై శుక్రవారం ప్రజా నివేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ప్రమీల రాణి తెలిపారు. 2022 - 23 సంవత్సరాల జరిగిన ఉపాధి హామీ పథకం పై 24 పంచాయితీల ఆడిట్ ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో జరిగిన పనులను బహిరంగ వేదికలో వివరిస్తారని తెలిపారు.

ఉచితంగా గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ

వెంకటగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితంగా నియోజకవర్గంలో పేదలకు గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేసినట్లు బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. వెంకటగిరిలోని హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ ద్వారా పేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్‌లో స్టవ్వులను ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా పంపిణీ చేశారు. పేదలు పొగతో ఇబ్బంది పడకుండా ఉచిత వంట గ్యాస్ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఆయన వెంట బిజేపి నాయకులు ఉన్నారు.

రైతులకు 80 శాతం సబ్సీడీపై విత్తనాల పంపిణీ

బాలాయపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

తుఫాన్ వల్ల వరి నాట్లు దెబ్బతిన్న రైతులకు 80 శాతం సబ్సీడీతో విత్తనాలను ఏఏబి చైర్మన్ గోపికృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శిరీష పంపిణీ చేసారు. కిలో 39 రూపాయిలు కాగా 7.80 పైసలు పంపిణీ చేస్తున్నట్లు ఏవో శిరీష తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాంకుమార్‌రెడ్డితో భేటి అయిన ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

వెంకటగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

నేదురుమల్లి నివాసంలో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డితో భేటి అయ్యారు. ఇరువురు పలు రాజకీయ అంశాలపై చర్చించారు. వెంకటగిరి యువ రాజా సర్వజ్ఞ కుమార యచేంద్ర కూడా మర్యాద పూర్వకంగా కలిశారు. ముగ్గురు ఉమ్మడి జిల్లా రాజకీయాలపై చర్చించారు. మాజీ సిఎం నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, జిల్లా రాజకీయాల్లో గతంలో కీలక పాత్ర పోషించారు. రాంకుమార్ రెడ్డి ప్రభావం కూడా జిల్లాలో కీలకంగా ఉంది. విక్రమ్ రెడ్డి, రాం కుమార్ రెడ్డి గంటకు పైగా రాజకీయ అంశాలు పై చర్చించుకున్నారు.

చెందోడులో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ

కోట,డిసెంబర్ 14 ప్రభాతవార్త :

కోట మండలం చెందోడు గ్రామ పంచాయతీలో తుపాను బియ్యంను సర్పంచ్, దేవారెడ్డి మాధవి, వైకాపా నాయకుడు దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగూర్ రెడ్డి మాట్లాడుతూ తుఫాన్ వల్ల నష్ట పోయిన ప్రజలను రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని చెప్పారు. అందులో భాగంగానే ప్రజలకు నిత్యవసర వస్తువులను ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు వరినారి మడులు, వరి నాట్లు వరదులు పోయిన వారికి 80 శాతం సబ్సిడితో ఇస్తుందన్నారు. అధికారులు వివరాలను సేకరిస్తున్నారని పేర్కొన్నారు. తుపాన్ ను కూడా తెలుగు దేశం పార్టీ రాజకీయం చేయడం అంతకన్న దారణం మరోకటి లేదన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, విఆర్ఓ గౌతమి, వైకాపా నాయకుడు మేకల గోపాల్, ఎంపిటిసి పద్మమ్మ.తదితరులు ఉన్నారు.

.

మెకాళ్లపై కూర్చోని అంగన్వాడీల నిరశన

కోట,డిసెంబర్ 14 ప్రభాతవార్త :

సమస్యలు పరిష్కారించాలని అంగన్వాడీల కార్మికులు చెపట్టిన సమ్మె మూడు రోజుకు చెరింది. ఇందులో భ్రాగంగా కోట ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటి పిలుపుమేరకు అంగన్ వాడీ కార్మికులు మోకాళ్లపై కూర్చోని నిరశన వ్యక్తం చేశారు. యూనియున్ అధ్యక్షరాలు పద్మలీల మాట్లాడుతూ శ్రమ దోపిడిన ఇక సహించమని ప్రభుత్వంతో తాడో పేడో తెల్చుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ఉద్ధరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచేశారని ఆమె ఆరోపించారు.జగన్ అధికారంలోకి రావాలని మేము ఓట్లు వేయడంమే కాకుండా మా కుటుంబాలతో కూడా ఓట్లు వేయింమాని పేర్కొన్నారు. మా సమస్యలను పరిష్కరించకపోతే జరగబోవు ఏన్నికల్లో తామ సత్తా చూపుతామని ఆమె తెలిపారు.

మోటార్ బైక్‌లో ఉన్న నగదు చోరీ!

గూడూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్‌కి సమీపంలో ఇండియన్ టీ సెంటర్ వద్ద గురువారం బద్వేలు గ్రామానికి చెందిన వేడం శ్రీహరి రెడ్డి అనే రైతు వ్యవసాయ పనులు నిమిత్తం బ్యాంకు వద్దకు వచ్చి 2,50,000 నగదును డ్రా చేసుకుని ఇంటికి వెళ్లే క్రమంలో టీ తాగేందుకు ఇండియన్ టీ సెంటర్ వద్ద బైక్ ఆపి టీ తాగుతున్న క్రమంలో గుర్తు తెలియని దొంగలు నగదును అపహరించటంతో ఆ రైతు కన్నీరు మున్నీరు అయ్యాడు. వెంటనే గూడూరు పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి సిసి కెమెరాలు పరిశీలించడం కొనసాగించారు. అయితే ఇండియన్ టి సెంటర్ ఎప్పుడు రద్దీగా ప్రజలు రావడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి అక్కడ ఉంది.

శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

చిల్లకూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 85 రోజులకు గాను 9,01,724 రూపాయిలు వచ్చిన్నట్లు ఆలయ చైర్మన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనారెడ్డి అన్నారు. వీరితో పాటు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ బాబు, ఈవో కే నవీన్ కుమార్, ధర్మకర్త మండలి సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లసిరి పుష్పలత, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తాం

గూడూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

గూడూరు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మె గురువారానికి మూడో రోజుకు చేరుకుంది. సమ్మె చేస్తున్న శిభిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మోకాళ్లపై మీద కూర్చొని నిరసన చేపట్టడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ మా సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని వెనకడుగు వేసే ప్రసక్తే లేదని వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్‌వాడి కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సిఐటియు అంగన్‌వాడి అధ్యక్షురాలు ఏ. ఇంద్రావతి, గూడూరు పట్టణ సిఐటియు అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి ఎన్. సురేష్, ఏ. ప్రసాద్

మాట నెరవేర్చని సిఎం మాకొద్దు..

-మోకాళ్ళపై అంగన్‌వాడీల నిరసన

తొట్టంబేడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు ఇచ్చిన మాట నెరవేర్చక మాట తప్పి, మడమ తిప్పిన సిఎం జగన్ మాకొద్దు అంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె గురువారం శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తిరూరల్, తొట్టంబేడు అంగన్ వాడీ కార్యకర్తలు, హెల్పర్లు అత్యధిక సంఖ్యలో వచ్చారు. ఈసందర్భంగా ఐఎఫ్‌టియు ఆలిండియా కమిటీ సభ్యురాలు గుడ్లూరుభారతీ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని ఎన్నిసార్లు గుర్తుచేసినా పట్టించుకోకపోవడంతో తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన దీక్షలు చేయాల్సిన దుస్థితి కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మెయిన్, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసి కార్యకర్తలు మూడోరోజు సమ్మెను నిర్వహించారు. సమ్మెను విరమించాలంటూ జిల్లాలో అధికారులు అంగన్‌వాడీలపై బెదిరింపులకు దిగారని పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయ సిబ్బందితో అంగన్‌వాడీ కేంద్రాలు నడుపుతామంటూ అధికారులతో బెదిరిస్తున్నారని సమస్యలను సామరస్యంగా పరిష్కరించకుండా సమ్మె విరమించాలంటూ ప్రభుత్వం బెదిరింపులకు దిగడంపై అంగన్‌వాడీలు మండిపడ్డారు. ఎంత బెదిరించినా సమ్మె విరమించుకోమని, సమస్యల పోరాటం కోసం నిరంతరం సమ్మె కొనసాగిస్తామని తెలిపారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, జాతీయ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా శ్రీకాళహస్తి ప్రధాన తపాలా కార్యాలయం వద్ద పోస్టల్ జేఏసి ఆధ్వర్యంలో ఏఐజిడిఎస్ యూనియన్ అధ్యక్షుల ఉన్నం.ప్రసాద్ మరియు కార్యదర్శి సత్యనారాయణ, ఎన్ఎఫ్‌సిఈ యూనియన్ కార్యదర్శి ఆర్ముగం ఆధ్వర్యంలో గ్రామీణ డాక్ సేవక్‌లు నిరవధిక సమ్మెకు దిగారు. ఈసందర్భంగా గ్రామీణ డాక్ సేవకులు మాట్లాడుతూ 17వ వేతన కమిటీలో అమలు కాని అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ డాక్ సేవకులకు సివిల్ సర్వెంట్ హోదాలను ఇవ్వాలని, 8గంటల పనివిధానం అమలు చేయాలని గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5లక్షలు, గ్రాట్యుటీ రూ.5లక్షలుకు పెంచాలని కుటుంబసభ్యులందరికీ వైద్యసేవలు అందించాలన్న తదితర డిమాండ్లతో సమ్మె కొనసాగుతోందన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామీణ డాక్ సేవక్‌లు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల చిన్నారులకు వీల్‌ఛైర్లు, ట్యాబులు పంపిణీ

తొట్టంబేడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మండలంలోని బసవయ్యపాళెం గ్రామంలో ఉన్న భవిత కేంద్రం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల శిక్షణ కేంద్రంలో దివ్యాంగులైన పిల్లలకు వీల్‌ఛైర్లు, ట్యాబులును మండల విద్యాశాఖ అధికారి భారతీ చేతుల మీదుగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ దివ్యాంగులైన చిన్నారుల పట్ల అశ్రద్ధ చూపరాదని ఎలాంటి విషయం అయినా వారు సులభంగా గ్రహించి నేర్చుకోగలరన్నారు. వైకల్యం దేనికి అడ్డుకాదని శిక్షణ ద్వారా లేదా వివిధ రకాల థెరపీల ద్వారా వారి యొక్క వైకల్యాన్ని అధిగమించుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రత్యేక దివ్యాంగులకు మెడికల్ సర్టిఫికెట్ విషయంలో కానీ, శస్త్ర చికిత్సలు తదితర విషయాలలో ఏదైనా సమస్యలు ఉంటే భవిత కేంద్రంలో ఉన్నటువంటి సహిత ఉపాధ్యాయుల యొక్క సలహాలు తీసుకోవాలని తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగులకు, తల్లిదండ్రులకు అజ్లర్‌భాష అను చిన్నారి తల్లిదండ్రులు భోజన ఏర్పాట్లు చేవారు. కార్యక్రమంలో సహిత ఉపాధ్యాయులు చైతన్య, నాగరాజు, డిల్లీకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు బిజెపి కేంద్ర కార్యాలయం ప్రారంభం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం నేడు ఉదయం పివిరోడ్డులోని అగ్నిమాపకశాఖ ఎదురుగా ఉన్న భవనంలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పార్టీ కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ కన్వీనర్ కోలా.ఆనంద కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

విశ్రాంత పశువైద్యాధికారి మృతికి నివాళులు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని 11వ వార్డులో ఉంటున్న విశ్రాంత పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.నాయాబ్ రసూల్ మృతిచెందడంతో విషయం తెలుసుకున్న బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ఆయన మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర మైనార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి షాకిరాలీ, వార్డు ఇన్‌ఛార్జులు ఖాదర్‌బాషా, అస్మత్, తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి జిలానీబాష, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు షఫి తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా కిట్లు పంపిణీ

వరదయ్యపాలెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండలంలోని 13 సచివాలయాల పరిధిలో నిర్వహించే ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలం విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. క్రీడల ద్వారా యువతకు ఉత్సాహంతో పాటు మానసిక ధైర్యం శక్తి చేకూర్తాయని ఎమ్మెల్యే అన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలంటూ ఆయన కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడలు కబడ్డీ వాలీబాల్ క్రికెట్ బ్యాట్మెంటన్ షటిల్ రింగ్ బాల్ కోకో అంటే క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. అనంతరం ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించిన కిట్లను బ్యాట్లు షటిల్ బ్యాట్లు, వాలీబాల్సులో రింగ్ బాల్స్ క్రికెట్ సంబంధించిన అన్ని కిట్లను పంపిణీ చేసారు. వరదయ్యపాలెం హైస్కూలు, గోవర్ధన పురం హైస్కూల్ పిఇటిలను ఇటీవల తిరుపతిలో జరిగిన 42 అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరిచినందుకు వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్ బాబు, వరదయ్యపాలెం ఎంపిపి పద్మప్రియ భర్త దామోదర్‌రెడ్డి, జడ్పిటిసి వెంకటేశ్వర్లు, వైసిపి మండల అధ్యక్షుడు నాయుడు దయాకర్‌రెడ్డి, వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ చిన్న, బుచ్చినాయుడుకండ్రిగ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబ్రమణ్యం రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ హరిబాబు రెడ్డి, సర్పంచులు జ్యోతి, దుడ్డు వేణు, చంద్రారెడ్డి, శ్యామల సుబ్రమణ్యం, అలీ, అబ్దుల్, సల్ల వీరభద్రం, మురళి నాయుడు, ఎంపిడిఓ సుబ్రమణ్యం రాజు, తహశీల్దార్ గౌరీ శంకర్, డిటి శాంతి, ఆర్ఐ వేణు గోపాల్, పంచాయితీ సెక్రటరీలు విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

19న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల,డిసెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం 19వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు.

అందరూ సంతోషంగా ఉండాలి

- శ్రీసిటీ ఎండి రవిసన్నారెడ్డి దంపతులు

తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:

కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు శ్రీసిటీ ఎండి రవిసన్నారెడ్డి తెలిపారు. కుమార్తె వివాహం, రిసెప్షన్ స్వామివారి ఆశీస్సులతో మంచిగా జరిగిందని విశ్వాసం వ్యక్తం చేశారు.గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం: టిటిడి ఈఓ

తిరుమల,డిసెంబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:

రాష్ట్రంలోని గ్రామాల్లో ప్రజలు కమిటీలుగా ఏర్పడి,దరఖాస్తు చేసుకుంటే ఆలయాల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తున్నామని టిటిడి ఈఓ ఏవిధర్మారెడ్డి తెలిపారు. ఇవేగాక పలు నగరాల్లో టిటిడి ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించామన్నారు. శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణట్రస్ట్(శ్రీవాణి)ద్వారా 3,615 ఆలయాలు నిర్మాణం, పలు ఆలయాల జీర్ణోద్ధారణ చేపట్టామని వెల్లడించారు. ప్రస్తుతం 1,500 ఆలయాలు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో ఆలయాల నిర్మాణంపై జెఈఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్‌ఎసిఎఓ బాలాజీ, సమరసత సేవాఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీవిష్ణు, రాష్ట్ర కార్యదర్శి త్రినాథ్‌తో కలసి ఈఓ ధర్మారెడ్డి సమావేశమయ్యారు.

శివయ్య సేవలో తమిళనాడు పీఠాధిపతి

శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు ఆలయంలోని పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్న దేవుని దర్శనానికి తమిళనాడు నుంచి విశేష సంఖ్యలో భక్తులు, పీఠాధిపతులు,రాజకీయ నాయకులు హాజరౌతున్నారు.ఈ నేపథ్యంలో గురువారం తమిళనాడు తిరుకడయ్యూర్ అభిరామి దేవాలయం పీఠాధిపతి సురేష్ గురుకుల్ తన పరివారంతో వచ్చారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో వేదపండితులు ఘనస్వాగతం పలికారు. తరువాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అందించారు.

సకాలంలో నడవని బస్సులు... విద్యార్థుల తిప్పలు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి నుంచి గ్రామీణ ప్రాంతాలకు నడిచే బస్సులు సకాలంలో నడవకపోవటంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఈ మేరకు గురువారం ఆర్‌టిసి బస్టాండులో విద్యార్థులు తమ వెతలను విన్నవించారు. శ్రీకాళహస్తిలోని జూనియర్ డిగ్రీ కళాశాలలకు అలాగే ప్రైవేటు పాఠశాలలకు శ్రీకాళహస్తి రూరల్, కెవిబిపురం,తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల నుంచి విద్యార్థులు వస్తున్నారు. అయితే సకాలంలో బస్సులు నడకపోవటంతో కళాశాలలకు రావటం తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్ళటానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు.ఈ సమస్య ఆర్‌టిసి అధికారులకు తెలియనిది కాదు.కానీ ఎందుకో స్పందించటం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు సకాలంలో బస్సులు నడపాలని ఆర్‌టిసి మేనేజర్‌కు వినతి పత్రం అందించారు.

భోగేశ్వరాలయానికి భూమి పూజలు

శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 14 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో దీర్ఘకాలంగా నిరాదరణకు గురైన భోగేశ్వరరాలయం దుస్థితిని గుర్తించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్పందించారు.ఈ ఆలయాన్ని జీర్ణోద్ధారణ గావించటానికి నిర్ణయించి అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసారు.గురువారం తొండమాన్ పురంలో దేవాలయం నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేద మంత్రాలతో భోగేశ్వరి ఆలయాన్ని పున: నిర్మాణానికి శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. దీర్ఘకాలం నిరాదరణ తరువాత మంచిరోజులు వచ్చాయని చెప్పవచ్చు.ఈకార్యక్రమాల్లో గ్రామ పెద్దలు దామోదర్‌రెడ్డి, చెంగారెడ్డి, మధురెడ్డి, సురేష్, భాస్కర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

యంప్లాయ్స్ అసోసియేషన జిల్లా అధ్యక్షుడుగా తులసీరామ్

చంద్రగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

గవర్నమెంట్ యంప్లాయ్స్ అసోసి యేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడుగా ఎమ్మిగనేని తులసీరామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్‌లో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న తులసీరామ్ జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మండల హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ ఆధ్వర్య ంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడుగా తులసీరామ్ రాణించాలనీ ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హెల్త్ విభాగం వైద్య సిబ్బంది అధ్యక్షుడిని ఘనంగా సన్మానించి, శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రేవతి, డాక్టర్ అనిల్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.టాటాబాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన జగన్

-అంగన్ వాడీ వర్కర్స్ దీక్షకు పులివర్తి సుధారెడ్డి సంఘీభావం

చంద్రగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

పాదయాత్రలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుచేయకుండా విస్మరించిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వెంటనే అంగన్ వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని టిడిపి ఎంఎల్‌ఏ అభ్యర్థి పులివర్తి నాని సతీమణి, టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయానికి సమీపంలో పిఎన్ రోడ్డు వద్ద అంగన్ వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు రెండవ రోజు గురువారం టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి దీక్ష శిబిరానికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు. అంగన్‌వాడీల సమస్యలపై టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారని అన్నారు.

బాధిత కుటుంబాలకు పులివర్తి నాని ఓదార్పు

చంద్రగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:

చంద్రగిరి నియోజకవర్గం, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాలలో మృతుల కుటుంబాలను టిడిపి ఎంఎల్ అభ్యర్థి పులివర్తి నాని గురువారం ఓదార్చారు. మండల పరిధిలోని కోనంగి వారిపల్లి, బిసి కాలనీకి చెందిన శ్రీలత మృతి చెందినట్లు తెలుకున్న ఆయన ఇక్కడికి చేరుకుని శ్రీలత భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పారు. అదేవిధంగా గడ్డంవారిపల్లికి చెందిన జాంబవతి మరణ సమాచారం అందుకున్న ఆయన ఇక్కడికి చేరుకుని మృతురాలి భౌతికకాయంపై పూలమావేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా రామచంద్రాపురం మండలం, వెంకటరామాపురంకు చెందిన మాజీ ఎంపిపి దొరస్వామి నాయుడు మృతి చెందినట్లు తెలుసుకున్న పులివర్తి నాని ఇక్కడికి చేరుకుని దొరస్వామి నాయుడు పార్థివ దేహంపై టిడిపి జెండాను కప్పి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపిమండలఅధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, తిరుమల రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి జూడో పోటీలకు జిల్లా క్రీడాకారులు

తిరుపతి (క్రీడా), డిసెంబర్ 14 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కేరళ, ఎర్నాకులంలో ఈ నెల 15 నుండి 18 వరకు జరుగు జాతీయ స్థాయి సబ్ - జూనియర్ జూడో ఛాంపియన్షిప్ 2023-24లో పాల్గొను ఆంధ్రప్రదేశ్ జూడో జట్టులో సభ్యులైన జిల్లా క్రీడాకారులు భవ్య, ఉషశ్రీ, సంతోష్ కుమార్‌లకు ఆర్థికసహాయం చేయడం ఆనందదాయకం అని జిల్లా జూడో కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్ అన్నారు. చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి మెమోరియల్ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో ఛాంపియన్‌షిప్‌లో తిరుపతి జిల్లా తరపున బంగారు పతకాలు సాధించారు. పిల్లలను జిల్లా జూడో సంఘం అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డిలు జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచి పతకాలు సాధించాలని ఆశీర్వదించారు.

ఆడుదాం ఆంధ్ర ట్రైల్ మ్యాచ్స్

తిరుపతి క్రీడ,డిసెంబర్ 14 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా నమూనా క్రీడా పోటీలను శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్రీడా మైదానంలో తిరుపతి పట్టణ వార్డు 23 ఎల్ఐసి రోడ్ నెం 1 సచివాలయంకు ఐదు క్రీడా అంశాలలో క్రికెట్, ఖోఖో, కబడ్డి, బ్యాడ్‌మెంటన్, వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలకు అవసరమైన క్రీడా సామాగ్రిని క్రీడా సంస్థ ఏర్పాటు చేసారు. అలాగే మైదానములు సిద్ధం చేసారు. ఆడుదాం ఆంధ్ర నమూన పోటీలను డిఈఓ శేఖర్, ఎస్వీయూ డైరెక్టర్ ప్రొ. శివశంకర్ రెడ్డి, డిఎస్‌డిఓ, డిఎస్ఎ, కోచ్‌లు, పిడి, పిఈటి పాల్గొని క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించారు.

అంగన్‌వాడీ వర్కర్స్‌కి మద్దతు తెలిపిన టీడీపీ నాయకులు

పిచ్చాటూరు, డిసెంబరు 14 ప్రభాతవార్త:

ఎరుపు దుస్తులు ధరించి మోకాళ్ళ మీద 3వ రోజు కూడా అంగన్‌వాడీ వర్కర్లు నిరసన తెలియజేశారు. గురువారం పిచ్చాటూరులో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు పిచ్చాటూరు మండలం టీడీపీ నాయకుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ మండల క్లస్టర్ ఇళంగోవన్‌రెడ్డి మద్దతు తెలుపుతూ సంఘీభావం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళల మీద మొట్ట మొదటిగా తెలుగుదేశం పార్టీ చాలా కార్యక్రమాలు చేసిందని, అందులో భాగంగా పొదుపు సంఘాలు అంగన్‌వాడీ కార్యక్రమం కూడా జరిగిందన్నారు. పిచ్చాటూరు మండల అంగన్‌వాడీ సమస్యను తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు ఊరేగింపు

వడమాలపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త:

పరమ పవిత్రమైన అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలను వడమాలపేటలో ఊరేగించారు. గురువారం స్థానిక సంజీవరాయ దేవాలయం నుంచి అక్షింతలను జై శ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ శ్రీరామ భక్తులు ఊరేగించారు. సీతా రామాంజనేయ ఉత్సవ విగ్రహాలను పూలమాలలతో విశేషంగా అలంకరించి ఊరేగించారు. విశ్వాహిందు పరిషత్ ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఇంటింటికి మీ బొజ్జల

-అంగన్‌వాడీలకు సుధీర్‌రెడ్డి మద్దతు

రేణిగుంట, డిసెంబరు 14 ప్రభాతవార్త:

రేణిగుంట పట్టణంలో బుగ్గ వీధిలో శ్రీకాళహస్తి టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి గురువారం టీడీపీ శ్రేణులతో కలసి ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, రేణిగుంట టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, పార్టీ సీనియర్ నేత డి.పుష్పనాథం, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కేంద్ర బృందంచే కరువు ప్రాంతాల్లో పంటల పరిశీలన

- రైతుల ఆవేదన.. ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో నివేదిక

కుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

రామకుప్పం మండలం గొరివిమాకుల పల్లి, బందార్లపల్లి, పలమనేరు మండలం గుండ్లపల్లి, శ్రీరంగరాజపురం గ్రామాల్లో గురువారం కేంద్ర బృందం సభ్యులు పర్యటించారు. ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం (ఐఎంసిటి) బృంద సభ్యులు కృష్ణ, గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ సెంట్రల్ వాటర్ కమీషన్ డైరెక్టర్ దేవేంద్రరావు, ఎస్టీఎ రీజనల్ ఫాదర్‌స్టేషన్ హైదరాబాద్, పశుసంవర్థక, డైరీయింగ్ అంజుబసెరా, ఎంఎస్‌సిఎఫ్‌సి ఎడి డా॥ ప్రదీప్‌కుమార్‌లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులుతో కలసి క్షేత్రస్థాయిలో వేరుసెనగ పంటను పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవక వేరుసెనగ పంటను పూర్తిగా నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గొరివిమాకులపల్లిలో మహిళా రైతు సరోజమ్మ మాట్లాడుతూ 64 సెంట్లలో తాను సాగు చేసిన వేరుసెనగ పంట పూర్తిగా

నష్టపోయానని పంట వేసేందుకు ముప్పైవేల దాకా ఖర్చు చేసినట్లు పేర్కొంది. బందార్లపల్లిలో మహిళా రైతు సుజాత పొలంలో వేరుసెనగ పంటను పరిశీలించారు. వర్షాలు లేక పంటను ఆవులకు మేతగా అలాగే వదిలేసిన విషయం కేం ద్ర బృందం పరిశీలించారు.

ఈప్రాంతాల్లో సాగు చేసే పంటల వివరాలను కేంద్ర బృంద సభ్యులు రైతులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పంటల పరిశీలన నివేదికను ప్రభుత్వానికి అందిస్తామని బృంద సభ్యులు పేర్కొన్నారు.అనంతరం కుప్పంలోని సెంటర్ ఆఫ్ లెక్స్‌లెన్స్‌ను పరిశీలించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఏర్పాటుచేసిన పంటనష్టం ఫోటో గ్యాలరీని తిలకించారు. కార్యక్రమంలో డ్వామా పిడి గంగాభవాని, డిఎఒ మురళీక్ కృష్ణ, డిహెచ్ఒ మధుసూధన్‌రెడ్డి, జిల్లా అధికారులు ప్రభాకర్, గోవర్ధన్‌రెడ్డి, కుప్పం ఆర్డీఒ శ్రీనివాసులు, రామకుప్పం తహశీల్దార్ మురళి, ఎంపిడిఒ రాధాకృష్ణ పాల్గొన్నారు.

సిఎం వల్లే అభివృద్ధి సాధ్యం : నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

వెంకటగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

సిఎం జగన్మోహన్ రెడ్డి వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణం పదవ వార్డు పరుశురాం కాలనీ వల్లివేడు కూడలిలలో ఆయన మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని సిఎం నెరవేర్చినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వాన్ని మరల అందరూ ఆదరించాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను సిఎం జగన్మోహన్ రెడ్డి నేరుగా ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సిఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను పేదలకు ఇస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ అమలు కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వెంకటరామయ్య, వైసిపి జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్లు శివయ్య, గోపాలకృష్ణ, సుబ్బారావు, నారాయణ, కళ్యాణి, పూజారి లక్ష్మి, నాయకులు లక్కమనేని కోటేశ్వర రావు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

చెరువులో అసాంఘిక కార్యకలాపాలు

-చీకటిపడితే మందుబాబులు, ఆటో వాలాలు హాల్‌చల్
-బెంబెలు ఎత్తుతున్న గాంధీపురం, శ్రీనగర్ కాలనీ వాసులు
-పట్టించుకోని ముత్యాలరెడ్డిపల్లి పోలీసులు

తిరుపతిరూరల్, డిసెంబర్14 ప్రభాతవార్త:

చీకటిపడితే చాలు అప్రాంతంలో మందుబాబు, గంజాయి బ్యాచ్, ఆటోవాలలు తిష్టవేస్తారు. యదేచ్ఛగా రోడ్డుపైనే మద్యం సేవిస్తూ రహదారిలో వచ్చిపోయే స్థానికులకు ఇబ్బందులు పెడుతున్నారు. ఒక పక్క గ్రామ సచివాలయం, మరో పక్క గంగమ్మ గుడి, ఇంకో పక్క రాజీవ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్....నిరంతరం జన సంచారం. ఆ మధ్యలోనే రోడ్డుపై మందుబాబులు మద్యం సేవిస్తున్నారు. ఆటోవాలాలు రోడ్డుపైన పదుల సంఖ్యలో ఆటోలు నిలబెట్టి ఆటోలలోనే మద్యం సేవిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేసున్నారు. వైకుంఠపురం ఆర్చి లోపల నుండి గాంధీపురంను కలుపుతూ బాలాజీ డైరి మీదగా 150 బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. వైకుంఠపురం ఆర్చి నుండి నేరుగా 150 బైపాస్‌కు నేరుగా రోడ్డు ఉండటంతో వాహనాలు రాకపోకలు ఎక్కువుగా ఉంటాయి. అదే రోడ్డులోనే అవిలాల చెరువు ఉండటం, అభివృద్ధిలో భాగంగా ఆ చెరువు చుట్టూ ప్రహరీ నిర్మించిన విషయం తెల్సిందే. అయితే అవిలాల చెరువు గేటు ముందరనే మందుబాబులు తిష్ట వేసి, మద్యం సేవిస్తూన్నా పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. గాంధీపురం గ్రామ పంచాయతీ ప్రజలు పలుమార్లు మందుబాబుల ఆగడాల గురించి పోలీసుల దృష్టికి తీసుకెళ్ళిన సరైన రెస్పాన్స్ లేదంటున్నారు. ఏదైన జరగరాని సంఘటను జరగకముందే ముత్యాలరెడ్డి పల్లి పోలీసుస్టేషన్ పోలీసులు స్పందించి, మందుబాబుల, ఆగతాయిల ఆగడాలు, ఆటోవాలలు పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సేవకు గుర్తింపుగా డాక్టర్ జగదీష్‌కు టైమ్స్ హైల్త్ ఎక్సలెన్స్ అవార్డు

తిరుపతి టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

టైమ్స్ గ్రూప్ ఆర్థోపెడిక్ విభాగంలో అత్యున్నతమైన సామాజిక సేవలో భాగంగా, దివ్యాంగులైన చిన్నారులకు పునరావాసం కల్పించడంలో డాక్టర్ గుడారు జగదీష్‌కు సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు అందించారు. డాక్టర్ గుడారు జగదీష్ ఆర్థోపెడిక్ విభాగంలో అగ్రగామి వైద్యుడిగా ఖ్యాతి గడించారు. అంగవైకల్యంతో బాధపడేవారు లేని సమాజాన్ని చూడాలనే మహోన్నత లక్ష్యం కలిగిన వ్యక్తి. పోలియో, సెరిబ్రల్ పాల్సీతో బాధపడే వారి జీవితాల బాగుకు నాలుగు దశాబ్దాలకు పైగా వైద్య సేవలు అందిస్తూ తన జీవితాన్ని వారి కోసమే అంకితం చేసారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన రైతుబిడ్డ కావడంతో బాల్యం నుంచే జగదీష్ కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత వంటివి అలవర్చుకున్నారు. విద్య గొప్పతనాన్ని గుర్తించారు. ఒక మారుమూల గ్రామం నుంచి డాక్టర్ అయ్యారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసిన తర్వాత, ఆర్థోపెడిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, అమెరికాలో ఎంసిహెచ్ ఆర్థోపిడిక్స్ చేసారు. జర్మనీలో ట్రామా లెవల్ 1 మేనేజ్‌మెంట్, జాయింట్ రీప్లేస్‌మెంట్, యుకెలో ఎఒ అడ్వాన్స్‌డు టెక్నిక్స్, ఇటలీలో లింబ్ రీకన్‌స్ట్రక్షన్, ఫ్రాన్స్‌లో అడ్వాన్స్‌డు స్పైనల్ సర్జరీ అభ్యసించారు. స్విట్జర్లాండ్‌లోని స్పైనల్ సర్జరీ సింపోజియంలో పాల్గొని అన్ని రకాల ఆర్థోపెడిక్ విభాగాలలో నిష్ణాతులయ్యారు. 1981లో తిరుమల తిరుపతి దేవస్థానాలలో సీనియర్ రెసిడెంట్‌గా తన వైద్య రంగం ప్రస్థానాన్ని ప్రారంభించారు. చివరికి ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆర్థోపెడిక్ వైద్య సంస్థ బర్డ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. సుదీర్ఘకాలం అక్కడ పనిచేసి ఆ సంస్థ పేరే తన ఇంటి పేరుగా ఖ్యాతి గడించారు. అక్కడ ఉద్యోగ విరమణ అనంతరం సేవలను కొనసాగిస్తూ ఆస్టర్ రమేశ్ గ్రూప్ హాస్పిటల్స్‌కు అకడమిక్ డైరెక్టర్‌గా పనిచేసారు. బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్‌గా లక్షలాది మందికి ఉచిత వైద్యం అందించారు. తర్వాత ఆస్టర్ రమేష్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌లో అకడమిక్ డైరెక్టర్‌గా, నెల్లూరు జిల్లా గొలగమూడిలోని భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమ వైద్యశాలలో సలహాదారుగా సేవలు అందించారు. డాక్టర్ గుడారు జగదీష్ ఇప్పటికే 183000 మందికి పైగా రోగులకు శస్త్రచికిత్సలు చేశారు. కరేడులో 3700 మందికి పైగా, వెంకటగిరిలో 3500 మందికి పైగా డాక్టర్ జగదీష్ వైద్య సేవలు పొందారు. నిస్వార్థ సేవలకు దేశ, విదేశాల్లో పేరెన్నికగన్న ప్రముఖ సంస్థల ద్వారా వైద్యశిరోమణి, ప్రాణదాత, ఫ్రెండ్ ఆఫ్ హ్యూమానిటీ, జీవిత సాఫల్యం అవార్డులను జగదీష్ అందుకున్నారు. తాజాగా టైమ్స్ అవార్డు కూడా ఆయన్ను వరించింది.

ఆడుదాం..ఆంధ్ర క్రీడా పోటీల రిజిస్ట్రేషన్లకు విశేష స్పందన

-'ప్రభాతవార్త'తో జిల్లా క్రీడాధికారి సంస్థ చీఫ్ కోచ్ బాలాజీ

చిత్తూరురూరల్, డిసెంబరు 14 ప్రభాతవార్త:

గ్రామీణ స్థాయి నుంచి యువతలో క్రీడా వికాసాన్ని కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలకు విశేష స్పందన లభించడంతో పాటు భారీగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనీ జిల్లా క్రీడాధికారి సంస్థ చీఫ్ కోచ్ బాలాజీ తెలిపారు. గురువారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఈ పోటీలకు సచివాలయాలు మొదటిదశలో వేదికలు కానున్నాయనీ, గ్రామ స్థాయిలో పాల్గొని గెలుపొందిన వారికి మండలస్థాయిలో ఆ తర్వాత నియోజకవర్గం, జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం వుంటుందన్నారు. ప్రతిదశలోనూ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంతో పాటుగా విజేతలను సర్టిఫికేట్స్, మెమెంటో, నగదు పురస్కారాలతో సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే క్రీడాకారులకు అవసరమైన కిట్లను సంబంధిత సచివాలయ కార్యాలయాల్లో అందుబాటులో వుంచామన్నారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక మెసానికల్ క్రీడామైదానంలో క్రీడాకారులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరిగిందనీ, వారిని కార్పొరేటర్ మురళీ, పిడిలు, పిటిఇలు పరిచయం చేసుకొని ప్రోత్సాహం అందించినట్లు పేర్కొన్నారు. కాగా ఈ పోటీలకు నేషనల్ ఖోఖో క్రీడాకారుడు రాజ్‌కుమార్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారనీ, అలాగే ఈ పోటీలకు క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బాలాజీ తెలిపారు.

కీచక ఉపాధ్యాయుని లైంగిక వేదింపులపై విచారణ!

వరదయ్యపాలెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

వరదయ్యపాలెం జడ్పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన కీచక ఉపాధ్యాయుడు అంకిరెడ్డిపై గురువారం విచారణ బృందం విచారణ చేపట్టారు. ఇటీవల ఓ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన పై నిందిత ఉపాధ్యాయుడు అంకిరెడ్డిని డిఇఓ శేఖర్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం నియమించిన విచారణ కమిటీలో విచారణ అధికారిగా గూడూరు ఉప విద్యాశాఖ అధికారి యు. శివప్రకాష్ రెడ్డి, సంయుక్త విచారణ అధికారులుగా తడ ఎంఇఓ మల్లికార్జున్ రావు సహాయ విచారణ అధికారిగా శ్రీకాళహస్తి ఎంఇఓ భువనేశ్వరిలు గురువారం పాఠశాలకు చేరుకుని స్థానిక ఎంఇఓలతో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నిందితుడు అంకిరెడ్డిని విచారించి నిజానిజాలను ఆరా తీశారు. బాధిత బాలికలతో చర్చించి నివేదికను జిల్లా అధికారులకు అందిస్తామని విచారణ అధికారులు తెలిపారు.

భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు

వరదయ్యపాలెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు ప్రధాన రహదారులతో పాటు వరదయ్యపాలెం మండలంలోని రోడ్లు గుంతల మయంగా మారాయి. ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు నానా పాట్లు పడుతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నరకానికి నకళ్లుగా మారిన రోడ్లపై రాకపోకలు సాగించాలంటే భయంగా ఉంటుందని వాపోతున్నారు. పలుచోట్ల గోతుల్లో నీరు నిల్వ ఉండిపోవడంతో వాహనదారులు ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాల భారిన పడే పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు. వరదయ్యపాలెం మండలంలో వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో వరదయ్యపాలెం మండలం పరిధిలోని గ్రామాల రోడ్లు గుంతలమయంగా తయారయ్యారు. వరదయ్య పాలెం మండల పరిధిలోని సిఎన్ఎల్‌పల్లి అబురు, సంతవేలూరు కంచరపాలెం పాండూరు కడూరు, రాచకండ్రిగకి వెళ్లే మార్గంలో కొతకు గురైన బిటీ రోడ్డుతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కోతకు గురైన రోడ్లకు మరమ్మతులు చేయవల్సిందిగా అధికారులను, వాహనదారులు కోరుతున్నారు. రాత్రిపూట ఆయా మార్గాల్లో బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నామని పలువురు పేర్కొన్నారు.

రోడ్లు లేక ఇబ్బందులు..మట్టిరోడ్లు దురదమయం

-రిషితారెడ్డికి మొరపెట్టుకున్న రాజీవ్‌నగర్ కాలనీ వాసులు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

పట్టణంలోని 19,20 వార్డు రాజీవ్‌నగర్ కాలనీలో రోడ్లు అధ్వాన్నంగా మారాయని, పట్టించుకునే దిక్కు లేదని పలువురు కాలనీ వాసులు, ప్రజలు బొజ్జలరిషితారెడ్డికి విన్నవించారు. బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె పట్టణానికి సమీపంలో ఉన్న రాజీవ్‌నగర్ కాలనీలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో పర్యటించి కాలనీలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్ళి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వాలు మారినా రాజీవ్‌నగర్ కాలనీలో మాత్రం సదుపాయాలు కరువయ్యాయని వర్షానికి ప్రధాన రోడ్డు బురదమయం కావడంతో ఇబ్బందిగా మారిందని పలువురు తెలిపారు. అధికారులకు, నాయకులకు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కొన్ని చోట్లు రాజీవ్‌నగర్‌లో సిసి రోడ్లు వేసి, డ్రైనేజీ కాలువలు కట్టకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని రిషితారెడ్డి హామీ ఇచ్చారు. ముందుగా రామచంద్రాపురం గ్రామంలో వెలసిన వెంకయ్యస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు. అనంతరం పట్టణంలోని కార్యక్రమంలో విజయ కుమార్‌నాయుడుతో పాటు రాష్ట్ర మహిళా నాయకురాలు రేణుకాదేవి, సుమతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 7న గిరిజనుల శంఖారావం భారీ సభ

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్

తిరుపతి టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

జనవరి 7న విజయవాడలో గిరిజనుల శంఖారావం భారీ సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గిరిజన హక్కుల సాధనకై గిరిజనులు మరింత చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి సభలు, సమావేశాలు నిర్వహించడం ద్వారానే గిరిజనుల హక్కుల పట్ల మరింత అవగాహనను పెంపొందించుకుని చైతన్యవంతులవుతారన్నారు. ఐక్యమత్యం తోనే గిరిజనులు మరింత అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. వచ్చేనెల జనవరి ఏడవ తేదిన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు జరిగే గిరిజనుల శంఖారావం సభకు గిరిజనులు వేలాధిగా తరలివచ్చి ఈ భారీ సబను జయప్రదం చేసి గిరిజనుల ఐక్యతను, ఆత్మగౌరవాన్ని చాటాలన్నారు. అనంతరం గిరిజనుల శంఖారావం భారీ సభ గోడపత్రికలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా రాష్ట్ర నాయకురాలు నాగరాణి, నాయకులు ఎం. తేజ నాయక్, ఎండి మంజుకుమార్ నాయక్, ఎం. నీలే నాయక్, ఈశ్వర్ నాయక్, చెన్నమ్మ నాయక్, ఎం. బాపూజీ నాయక్, గిరిధర్, శ్యామలమ్మ, సైరాజ్ నాయక్, రాజశేఖర్ నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాబు రాకతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

-టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి

చంద్రగిరి, డిశంబర్ 14 ప్రభాతవార్త:

ప్రస్తుత పరిస్థితుల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రంలోని ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ వుంటుందని టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి అన్నారు. స్థానిక పాతపేటలో గురువారం ఆమె మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా టవర్ క్లాక్ వద్ద గల శ్రీవినాయకస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఇంటింటికీ, ప్రతీ షాపుకు వెళ్ళి పులివర్తి నానిని గెలిపించాలనీ, సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. డబ్బులకు ఆశపడి వైసిపికి ఓట్లేస్తే మీ భవిష్యత్తును మీరే చేతులా నాశనం చేసుకున్నట్లు కాగలదన్నారు. చంద్రబాబు ప్రకటించిన 6 గ్యారెంటీలతో ప్రతి కుటుంబం లబ్ది పొందగలదన్నారు. ఈ కార్యక్రమంలో సింగు సుధ, వీరంగారి రమేష్ రెడ్డి, పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, గౌస్‌భాషా, లంకెళ్ళ లలిత, కొండూరు ప్రవీణ్ రాయల్, ఏ.జి.పల్లి బాల, సక్కుర్ ధనంజయ రెడ్డి, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, లీలాకృష్ణ, అమ్ములు నాగరాజు, రాధమ్మ, సునీత, నాయుడమ్మ, ప్రభాకర్ నాయుడు, మన్సూర్, సునీల్ నాయుడు, మండలం లోకేష్ రాయల్, వీరంగారి మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్కేటింగ్ పోటీల్లో బంగారు పతకం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 14 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తికి చెందిన చిన్నారులు క్రీడల్లో రాణిస్తున్నారు.ఈనేపథ్యంలో ఇటీవల జరిగిన ఆంధ్ర స్పీడ్ స్కేటింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న శ్రీకాళహస్తికి చెందిన విద్యార్థి జే.కమలేష్ బంగారు పతకాన్ని సాధించి శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసారు.అంతేకాక పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారు. విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా రాణిస్తారని కమలేష్ నిరూపించారు. పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌కాలనీలో నిర్వహిస్తున్న డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలకు చెందిన కమలేష్ తిరుపతి నగరంలోని శ్రీనివాస క్రీడా సముదాయంలో జరిగిన స్పీడ్ స్కేటింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్ 14 విభాగంలో 200, 400, 1000మీటర్లు 100 మీటర్ల రిలే గ్రూప్ నందు గోల్డ్ మెడల్ సాధించారు.రాబోవు రోజుల్లో జనవరి 27,28తేదుల్లో తమిళనాడు కోయంబత్తురులో జరిగే జాతీయ స్థాయిఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. విజేతగా నిలిచిన కమలేష్ యాదవ్‌కి డైరెక్టర్ డాక్టర్ కృష్ణకిషోర్,వాసంతికిషోర్,ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, మేనేజర్ దైవజ్ఞాచ్చారి, పిఇటి రవికుమార్ తదితరులు సత్కరించారు.ఆ చిన్నారిని ఆశీర్వదించారు. రాబోవు రోజుల్లో జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని పిలుపు నిచ్చారు.

ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తా!

-గాంధీపురంలో 30 కుటుంబాలు టిడిపిలో చేరిక
-చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

తిరుపతిరూరల్, డిసెంబర్14 ప్రభాతవార్త:

ప్రజలెవ్వరు అధైర్యపడవద్దని... ప్రజల కు ఎల్లవేళల అండగా ఉంటూ...ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని హామీ ఇచ్చారు. తిరుపతిరూరల్ గాంధీపురం గ్రామ పంచాయతీలో 'బాబు షూరిటీ....భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమాన్ని పులివర్తి నాని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నానికి స్థానికులు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. పంచాయతీకి చెందిన 30 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఇంటిపట్టాలు, రేషన్‌కార్డులు, పించన్లు, రోడ్లు, డ్రైనేజ్ తదితర సమస్యలను స్థానికులు నాని దృష్టికి తీసుకెళ్ళారు. గ్రామ పంచాయతీలో వైసిపి నాయకుల అరాచకాలు, ఆగడాలు ఎక్కువైనాయని, కరెంట్ మీటరు కావాలన్నా, నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ కావాలన్నా ముడుపులు చెల్లించకో వాల్సిందే అని వాపోయారు. పంచాయతీలో రోడ్లు, డ్రైనేజ్ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, ప్రవేట్‌గా డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తూ, ప్రజల నుండి ముక్కుపిండి దండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాంధీపురం గ్రామ పంచాయతీలో ఇబ్బడిముబ్బడిగా భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజల నుండి వేల రుపాయాలను వసూలు చేస్తున్నారని వాపోయారు. పేదలు నివసించే గాంధీపురం గ్రామ పంచాయతీలో మౌళిక సదుపాయాలు కరువైనాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరగాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిందే అన్నారు. చంద్రగిరి నియోజకవర్గ సమస్యలపై సమగ్ర అవగాహన ఉందని, తాను గెలిస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని స్పష్టం చేసారు.

గాంధీపురంలో 30కుటుంబాలు టిడిపిలో చేరిక :

గాంధీపురంలో దాదాపు 30 కుటుంబాలు టిడిపి చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరినవారికి నాని పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. పేదలు ఉండే గాంధీపురం గ్రామ పంచాయతీ ఏ ఒక్క అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, జయరామిరెడ్డి, ధనంజయ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశం కోటలో వైకాపా పాగా

శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 14 ప్రభాతవార్త :

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార వైకాపా నాయకుడు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిపక్షం లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దుటకు ప్రయత్నిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తికి కూత వేటుదూరంలోని నారాయణ పురం గ్రామంలో సుమారు 140 తెలుగుదేశం కుటుంబాలు మూకుమ్మడిగా వైకాపా తీర్థం పుచ్చుకున్నారు.నాలుగు వందల మంది ఎంఎల్ఏ సమక్షంలో వైకాపా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు.జగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన గ్రామస్థులు చేరినట్లు వివరించారు.కులాలు మతాలు, వర్గ భేద లేకుండా సహాయం కోరి వచ్చిన వారికి సహాయం అందించే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వల్ల తమకు న్యాయం జరుగుతుం దని తాము పార్టీలో చేరినట్లు వివరించారు.పార్టీలో చేరిన వారిలో వసంతయ్య, బలరాంరెడ్డి,చెంగారెడ్డి, మునికుమార్, మునిరామయ్య తదితరు లున్నారు. ఈ కార్యక్రమాల్లో పివిఆర్ గ్రూప్ డైరెక్టర్ జనార్ధన్‌రావు పవార్, రత్నం రెడ్డి, మధుసూధనరావు సుబ్రమణ్యంరెడ్డి, వి.బాలాజి ప్రసాద్‌రెడ్డి,

భరత్‌రెడ్డి, బుజ్జి మేస్త్రీ, కిట్టుమేస్త్రి, మోహన్‌రెడ్డి,దాము, శంకరయ్య గౌడ్, రెడ్డివారి గురువారెడ్డి, లక్ష్మీపతి, రంగయ్య, నాగభూషణం,దాసు, గోపాల్,జయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు... సచివాలయ ఉద్యోగులచే నిర్వహణ

తొట్టంబేడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు మూడు రోజులుగా తమ డిమాండ్ల పరిష్కారానికి చేస్తున్న దీక్షలపై రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. నేటి నుంచి సచివాలయాల్లో ఉన్న డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసు సిబ్బంది తదితరులతో అంగన్‌వాడీ కేంద్రాలను నేటి నుంచి నడపాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినట్లు ఎంపిడిఓ సురేష్‌బాబు తెలిపారు. జిల్లాలో మొత్తం 2,492 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా ఇందులో 2,131 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు, 361మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. శ్రీకాళహస్తి ప్రాజెక్టు పరిధిలో శ్రీకాళహస్తి మండలంలో మొత్తం 86 అంగన్ వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు 71, మిని అంగన్‌వాడీ కేంద్రాలు 15 ఉన్నాయి. ఇక శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో మొత్తం 42 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో ప్రధాన అంగన్ వాడీ కేంద్రాలు 36, మిని అంగన్‌వాడీ కేంద్రాలు 6, తొట్టంబేడు మండలంలో మొత్తం 80 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో 61 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు, 19 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొత్తం 166మంది వర్కర్లు, 160మంది హెల్పర్లు, మిని అంగన్‌వాడీ వర్కర్లు 40మంది పనిచేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను నేటి నుంచి అందుబాటులోకి తీసుకురావాలని సంబందిత ఎంపిడిఓకు ఉత్తర్వులు ఇవ్వడంతో గ్రామంలోని వర్కర్ వద్ద ఉన్న తాళాలు ఇవ్వకపోతే ఐదుమంది గ్రామస్తుల సమక్షంలో పంచనామా నిర్వహించి తాళాలు పగులగొట్టి అందులో ఉన్న స్టాకు రిజిస్టర్లు, స్టాకు వివరాలు స్వాధీనం చేసుకోవాలని ఆదేశించింది. ఇక చిన్నారులకు అందించే పౌష్టికాహారం పంపిణీచేసే బాధ్యతను మద్యాహ్నభోజనం వండే వారు లేదా మహిళా సంఘాలకు చెందిన మహిళలతో వండి చిన్నారులకు అందించాలని నిర్ణయించింది. అయితే తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించమంటే సమ్మెపై ఉక్కుపాదం మోపడం ఎంత వరకు సమంజసమని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న అంగన్‌వాటీ టీచర్లు, హెల్పర్లు ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న స్టాకు రిజిస్టర్లు, గ్యాస్ సిలిండర్లు తీసుకువెళ్ళినట్లు ప్రాథమిక సమాచారం.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

- నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి థామస్
- సమస్యలు పట్టించుకోలేదని థామస్‌కు మహిళలు ఫిర్యాదు

కరపత్రాలు అందజేస్తున్న థామస్, నాయకులు.

వెదురుకుప్పం, డిసెంబర్ 14 ప్రభాతవార్త : రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే టీడీపీ అధికారంలోకి రావలని గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఇన్‌చార్జీ డాక్టర్ థామస్ పేర్కొన్నారు. మండలంలోని మొండివెంగనపల్లెలో గురువారం భవిష్యత్తుకు గ్యారంటీ ఇది బాబు షూరిటీ మరియు మన ఇంటికి మన థామస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గం అభ్యర్థి థామస్ మాట్లాడుతూ బటన్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలని అభివృద్ధికి కేరఫ్ అడ్రస్సు నారా చంద్రబాబు నాయుడని ఆయన రావలని ప్రజలు బలంగా మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తూన్న ఒక్క రోడ్డు గుంతకు మట్టి వేసిన పాపాన పోలేదని విమర్శించారు. కేవలం బటన్ నొక్కి కొందరికి నగదు అందజేయడమే అభివృద్ధి అనుకోవడం ఎంత వరకు సరైయనదో ప్రజలు ఆలోచించాలని చూచించారు. రానున్న ఎన్ని కల్లో ఓటర్లు వైసీపీ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ క్రమంలో మొండివెంగనపల్లె పంచాయితీ నెమలగుంట గ్రామంలో మన ఇంటికి మన థామస్ కార్యక్రమంలో వెళ్ళగా మహిళలు ఆయన దృష్టికి సమస్యలు తీసుకువచ్చారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామితో తమ గ్రామంలో వర్షం కురిస్తే నీరు నిల్చిపోతుందని డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకువెళ్ళగా చీపురా ఇవ్వండి నీళ్ళుతోసేస్తాని చెప్పారని ఆరోపించారు. అలాగే గ్రామంలో దేవాలయం నిర్మాణంకు సహకరించాలని కోరగా హేళన చేశారని చెప్పారు. స్పందించిన థామస్ మన ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కారిస్తామని డిప్యూటీ సీఎంకు దేవుడన్న... హిందుత్వమన్నా... హేళనని మీరు ఆయనకు జగన్‌రెడ్డికి ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని చూచించారు. కరపత్రాలు అందజేసి తనను ఆశీర్వదించి ఒక్క సారి అవకాశం కల్పించాలని మీకు సేవకుడిగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాధ రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి మోహన్ మురళి, నాయకులు పోటూగారి గంగయ్య, చిన్నబ్బ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఒక వరం : రోజా

పుత్తూరు, డిసెంబరు 14 ప్రభాత వార్త : మధ్య తరగతి కుటుంబాలకు, ఉద్యోగులకు జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఒక వరం లాంటిదని రాష్ట్ర పర్యాటకశాఖమంత్రి ఆర్.కె. రోజా అన్నారు. నగరి మునిసిపాలిటీలోని కీళపట్టులో గురువారం తుడా ఆధ్వ ర్యంలో ఎంఐజి ఫ్లాట్‌లతో నిర్మాణ మయ్యే స్మార్ట్ టౌన్ షిప్ పనులకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల సాకారం చేయడానికి టౌన్ షిప్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. తుడాయే ఫ్లాట్లను నిర్మించి మార్కెట్ రేట్ కంటే తక్కువ ధరకు ఫ్లాట్లను అందిస్తుందని తెలిపారు. ఏటా 18 లక్షల వార్షిక ఆదాయం వున్నవారు వీటి కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏడాది కాలంలో నాలుగు వాయిదాల్లో సొమ్ము చెల్లించవచ్చన్నారు. ఫ్లాట్ల విలువలో పది శాతం చెల్లించి ఒప్పందం చేసుకోవాలని తర్వాత నెల రోజుల్లో 30 శాతం, ఆరు నెలల్లో 30 శాతం, ఏడాది లోపు మిగిలిన 30 శాతం చెల్లించాలని వివరించారు. చెల్లింపులు పూర్తవగానే డెవలప్ చేసిన ఫ్లాట్లను రిజిస్టర్ లబ్దిదారుని పేరిట రిజిస్టర్ చేస్తారన్నారు. పిఆర్‌సి సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీకి అనుగుణంగా పది శాతం ఫ్లాట్లను ఉద్యోగులకు రిజర్వ్ చేసి, 20 శాతం డిస్కంట్‌తో అందిస్తారని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే పెన్షనర్లకు అయిదు శాతం రిజర్వ్ చేస్తారన్నారు. తుడా వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లేఅవుట్ స్థలంలో యాభై శాతాన్ని పార్కులు, స్కూళ్లు తదితర అవసరాలకు కేటాయిస్తారన్నారు. 40 నుంచి 60 అడుగుల వెడల్పు రోడ్లతో లేఅవుట్ వేస్తున్నారని, ఒకేసారి సొమ్ము చెల్లించే వారికి పది శాతం తగ్గింపు వుంటుందని తెలిపారు. కార్యక్రమంలో తుడా డిఇ రవీంద్ర, ఎఇ విజయశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రాజేష్, నీలకంఠం, కౌన్సిలర్ అణ్ణెమ్మ తదితర వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ::

పుత్తూరు రూరల్ మండల కృష్ణసముద్రం గ్రామంలో గురువారం తుడా నిధులు రూ. 49 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, కల్వర్టు పనులకు మంత్రి రోజా భూమి పూజ చేశారు. తమ గ్రామానికి వచ్చిన మంత్రికి స్థానికులు గజమాలతో సత్కారం చేశారు. గతంలో ఎవరూ చేయని విధంగా మంత్రి తమ ప్రాంతంలో అభివృద్ధి చేస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మునివేలు తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తుఫాన్‌తో నష్ట పోయిన... అన్నదాతలను కేంద్రం ఆదుకుంటుంది

-కేంద్ర బృందం పర్యటన

ఊనుగుంటపాళెంలో కేంద్ర బృందం పర్యటన జరుపుతున్న దృశ్యం

కోట,డిసెంబర్ 14 ప్రభాతవార్త : తుపానుతో తో పంట నష్ట పోయిన రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని కేంద్ర బృదం ప్రతినిధులు, కేంద్ర విద్యుత్త్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మీనహోడా, రహదారుల భవనాశాఖ (విజయవాడ,)ఎస్.ఇ,రాకేష్‌కుమార్‌లు చెప్పారు. ఈ కేంద్ర బృందానికి టీమ్ లీడర్‌గా రాజేంద్రరత్నూ (ఐఎఎస్.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్) గురువారం కోట మండలం ఊనుగంటుపాలెం. రుద్రవరం గ్రామాల మధ్య మామిడి కాలువ, వరద ప్రవహించడం వలన రోడ్లుకు పడిన గండ్లును, ఇసుక మేట వేసిన పోలాలను ఆబృంధం పరిశీలించింది. క్షేత్ర స్థాయిలో పర్యటించి తెలసుకున్న నష్టం వివరాలను నివేదిక రూపంలో కేంద్రం దృష్టికి తీసుకేళ్లతామన్నారు. అధికారుల ఇచ్చిన నష్టం వివరాలను వాస్తవ పరిస్థితికి దగ్గరగా ఉన్నాయన్నారు.జరిగిన నష్టాన్ని జాయిట్ కలెక్టర్ పెంచలకిషోర్ వివరించారు. జిల్లాలో 103 పునరాస కేంద్రాలు ఏర్పాటు చేశామని,8172 మందికిసవతి భెజన సౌకర్యం కలినంపామన్నార. తుఫాన్ ప్రభావిత కుటంబాలకు 2938 మందికి ఆర్ధిక సహాయం ఇవ్వడం జరిగిందన్నారు. వెయ్య కుటుంబాలకు 2500 వంతున రూ 67 లక్షలు పైగ తక్షణ సహాయం కింది అందించడం జరిగిందన్నారు. పాత ఇళ్ల వంటివి 2450 పైగా కొన్ని పాక్షికంగా మరి కొన్ని పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.ఆర్‌అండ్‌బి రోడ్లు 478 కిలోమీటర్లు, 121 సబ్ స్టేషన్లు 2218 విద్యుత్ స్తంభాలు పడిపోయాయిని అధికారులు వివరించారు. కోట మండలంలో జరిగిన నష్టాని గూడూరు శాసన సభ్యులు డా.వెలగపల్లి వరప్రసాద్‌రావు వివరించారు. నష్టం పై అధికారులు సేకరించిన చాయా చిత్రాలను ప్రతినిధులు తిలకించారు.తుపాను వలన విద్యుత్తు స్తంభాలు కూలి పోయాయిని, కల్వర్టులు దెబ్బతిని రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలచిపోయాయని రైతులు వివరించారు.విద్యానగర్‌లో విద్యుత్త్ సబ్ స్టేషన్ జలయమం కావడంతో ఆస్టేషన్ ను కూడా ఈ బృందం పరిశీలించింది.ఈ పర్యటనలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్,నరమల వెంకటరమణయ్య, తహిశీల్దార్ పద్మావతి, ఎంపిడివో మారెళ్ల భవాని, ఎంపిపి దాసరి అంజమ్మ, సర్పంచ్ చెముడు గంట చెంగయ్య,వివిధశాఖల అధికారులు ఉన్నారు.

కర్లపూడిని ఆదుకోండి:

ఈ నెల 4 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు, వరదలు, తుపాను కారణంగామండలంలోని కర్లపూడి పంచాయతీ సర్వసం కోల్పోయిందని తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొవాలని కర్లపూడి గ్రామ సర్పంచ్, సిద్దవరం మాజీ సోసైటి చైర్మెన్ సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి కేంద్ర బృందం ప్రతినిధులకు వినతి పత్రం అందచేశారు. గురువారం చెందోడు సబ్ స్టేషన్‌కు కేంద్ర బృందం వచ్చిన నేపథ్యంలో చెంచురాఘవరెడ్డి మీనాహోడకు నష్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బృంధం ప్రతినిధులకు రాఘవరెడ్డిని శాసన సభ్యులు వర ప్రసాద్‌రావు పరిచయం చేశారు. వందలాది ఎకరాలు ఇసుక మేట వేసిందని మేకల తోట, దళితవాడ,గిరిజనకాలనీ మూడు రోజుల పాటు జలదిగ్బందంలో ఉండేపోయిందని ఆయన వివరించారు. అన్నీ విధాల ఆదుకుంటామని కేంద్ర బృంధం భరోసా ఇచ్చింది. మండల ప్రజా పరిషత్ తరపున మండల ఉపాధ్యాక్షులు వేమారెడ్డి సొజన్యరెడ్డి, షనిల్ రెడ్డి కూడా కేంద్ర బృందంకు వినతి పత్రం అంద చేశారు.

కాదలూరులో పర్యటించిన కేంద్ర బృందం

పాచిపోయిన పైరును చూపించి లబోదిబోమన్న రైతన్న

పాచిపోయిన పైర్లను చూపిస్తున్న రైతులు

తడ,డిసెంబర్ 14 ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాను బీభత్సంతో రైతులు సర్వసమ కోల్పోయిన తడ రైతన్న కేంద్ర బృందం ముందు గొడమన్నారు. తడ మండలం కాదలూరు,పులివేంద్ర గ్రామాల్లో వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ఈ బృందం పరీశినకు వచ్చింది.ఈ సందర్భంగా రైతులు మునిగిపోయి పాచిపోయిన పైర్లును చూపించారు.కేంద్ర బృదం ప్రతినిధులు, కేంద్ర విద్యుత్త్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మీనహోడా, రహదారుల భవనాశాఖ (విజయవాడ,) ఎస్.ఇ,రాకేష్‌కుమార్‌లు వచ్చారు. ఈ కేంద్ర బృందానికి టీమ్ లీడర్‌గా రాజేంద్రరత్నూ ఐఎఎస్.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ ,ముందుగా వీరికి స్థానిక శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆబృందంకు ఇన్‌చార్జీ జెసి,పెంచల్ కిషోర్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు తిరుపతి జిల్లాలో తుఫాను వలన జరిగిన నష్టాన్ని వివరించారు. జిల్లాఓ 103 పునరావాస కేంద్రాలు అందులో 8172 మందికి బోజన వసతి, 2938 మందికి ఆర్ధి సహాయంగా ఇవ్వడం జరిగిందన్నారు. వెయ్యి కుటుంబాలకు 2500 వంతున రూ 67 లక్షల పైగా తక్షణ ఆర్ధిక సహాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. మెడికల్ క్యాంపులు 96 ఏర్పాటు చేసి వైద్యం అందిచినట్లు వివరించారు. తుఫాన్ వల్ల 16 పూరిగుడిసెలు, పాతళ్లు వంటవి 2450 పైగా కొన్ని పాక్షికంగా మరి కొన్ని పూర్తిగా దెబ్బతిన్నాయని, 121 సబ్ స్టేషన్లు, 2218 విద్యుత్త్ అర్‌అండ్‌బి 478 కిలోమీటర్లు దెబ్బతిన్నాయన్నారు. పంచాయతీ రాజ్ శాఖ రోడ్లు 132 కిలోమీటర్లు, జలవరునల శాఖ కు సంబంధించి 618 చెరువులు,కాలువు మున్సిపల్ పరిధజలో 56 కిలోమటర్లు రోడ్ల, పశువులు సబంధించిన 192,9షెడ్లు , వ్యవసాయశాఖ కు సంబంధించి10 వేల హెక్టార్లు పైగా వరి నాట్లు మునిగి పోయాయిని చెప్పారు.2408 హెక్టార్లు ఇసుక మేట వేసిందన్నారు665 హెక్టార్లు పంట దెబ్బతిందన్నారు. మత్యశాఖ కు సంబంధించి 500 బోట్లు వలలు, సెడ్లు దెబ్బతిన్నాయన్నారు.2938 మందిఇక ఆర్ధి సహాయం చేయడం జరిగిందన్నారు.

సిఎం ఆశయాలను తూట్లు పొడుస్తున్న సచివాలయ సిబ్బంది

-మేమందరం నిరుపేదవాలమే కానీ మా నష్టపరిహారం ఎక్కడ
-ఆర్డివో చొరవ చూపి మా నష్టపరిహారం మాకు ఇప్పించండి

గూడూరు, డిసెంబర్ 14 ప్రభాతవార్త : గూడూరు మండలంలో విందూరు గ్రామంలోని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. నిరుపేదలకు అందాల్సిన బియ్యం, డబ్బులు పంపిణీ, వితరణ కార్యక్రమం సరైన పద్ధతిలో జరగడం లేదని విందూరు గ్రామస్తులు అందరూ కలిసి గురువారం సచివాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. విందూరు గ్రామస్తులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాన్ని సరైన పద్ధతిలో జరగడం లేదని సచివాలయం సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారని వర్షాల కారణంగా నీట మునిగిన ఇళ్లకు నష్టపరిహారంగా ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, 2500 రూపాయిలు చొప్పున ప్రతి ఇంటికి ఇవ్వాలని చెప్పడం జరిగింది. కానీ విందూరు గ్రామంలోని సచివాలయం సిబ్బంది సరైన పద్ధతిలో నిరుపేదలకు అందాల్సిన బియ్యం, డబ్బులు సరైన పద్ధతిలో ఇవ్వడం లేదని వాళ్లకు కావాల్సిన వాళ్ళకి ఇస్తున్నారని నిరుపేదలకు అందాల్సినటువంటి అందకుండా పక్క దారిలో వెళుతున్నాయని తెలిపారు. విందూరులో ఎస్సీ, ఎస్టీ కాలనీలో 70 ఇల్లు ఉంటే ఆ 70 ఇల్లు నీట మునిగిపోయాయి. వాటికి సంబంధించి సచివాలయం సిబ్బంది వచ్చి రాసుకోగా కొంతమందికే వచ్చి కొంత మందికి రాకపోవడానికి అక్కడ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దానికి సంబంధించిన అధికారులు స్పందించి నిరుపేదలు అన్న వారందరికీ అందకుండా పోయిన వారికి అందించే విధంగా చేయాలని అంతేకాకుండా నష్టపోయిన ప్రతి ఇంటికి 2500 చొప్పున ఇవ్వాల్సి ఉంటే ఇవ్వకుండా 1500 ఒక దగ్గర ఇంకో దగ్గర500 ఇస్తూ వస్తున్నారని అది కూడా ఒకసారి గమనించి ఆ నష్టపరిహారం కూడా సరైన పద్ధతిలో ఇవ్వాలని గూడూరు ఆర్డివో దీనిపై చొరవ తీసుకుని విందూరు గ్రామస్తులకు రావాల్సిన నష్టపరిహారం ఇప్పించాల్సిందిగా కోరుతున్నారు.

క్రిప్టో కరెన్సీ స్కాం... రిమోట్ యాక్సెస్ ఫ్రాడ్ అంటూ దోచేస్తున్న సైబర్ నేరగాళ్లు

-సైబర్ నేరాల బారిన పడకండి మీ తోటి వారిని పడనీయకండి -జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి

తిరుపతి క్రైం, డిసెంబర్ 14 ప్రభాతవార్త : క్రిప్టో కరెన్సీ స్కామ్స్ చేసే సైబర్ నేరగాల్లు సృష్టించిన ఫేక్ మొబైల్ యాప్‌లను డైన్‌లోడ్ చేస్తే సదరు మొబైల్ మన ప్రమేయం లేకుండా వాళ్ళ ఆధీనంలోకి వెళ్ళిపోతుందని ఎస్పి పరమేశ్వర రెడ్డి తెలిపారు. ఈ విధంగా తన మొబైల్‌లోని మొత్తం సమాచారాన్ని నేరగాళ్లు సేకరించి తనను, తన తోటి వారిని వేధింపులకు గురిచేసి డబ్బులను దోచుకుంటారన్నారు. మొదటగా నకిలీ వెబ్ సైట్ లింకులు మీ ఇమెయిల్, వాట్సాప్‌కి సైబర్ నేరగాళ్లు పంపుతారు. వాటిని ఓపెన్ చేస్తే ఆన్‌లైన్ పేమెంట్ చేయాలంటూ మరికొన్ని లింకులను పంపుతూనే ఉంటారు. సైబర్ నేరగాళ్లు పంపే నకిలీ వెబ్ సైట్ లింకులు చూడటానికి సమాజంలో ప్రముఖ కంపెనీల లోగోలు, పేర్లు మాదిరిగానే ఉంటాయి. కానీ ఒక అక్షరం తప్పుగా లేదా స్పెల్లింగ్‌లో అక్షరాల క్రమం తారుమారుగా ఉంటుంది. అందువల్ల ప్రజలు ఈ విషయాన్ని జాగ్రత్తగా గమనించుకుని వెంటనే అప్రమత్తమై సైబర్ నేరగాళ్లకు ఎలాంటి సమాచారాన్ని ఇవ్వకుండా జాగ్రత్త పడాలని ఎస్పి అన్నారు.

- క్రెడిట్ కార్డు ఆఫర్లతో జాగ్రత్త

సాధారణంగా చాలా మంది ప్రజలకు తమ క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని లేదా క్రెడిట్ కార్డు లిమిట్ డబుల్ చేస్తామని కాల్స్ వస్తూ ఉంటాయన్నారు. అలాంటి కాల్స్‌ను నమ్మి స్పందించకూడదని, అది సైబర్ నేరగాళ్లు వేసే ఎత్తుగడ అని ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. పొరపాటున కూడా ఇటువంటి అనుమానాస్పద కాల్స్, ఈ మెయిల్స్, మెసేజ్లను నమ్మి ప్రజలు తమ క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు వివరాలు, ఓటిపిలను సైబర్ నేరగాళ్లకు తెలియజేస్తే వెంటనే మీ బ్యాంక్ అకౌంట్‌లోని నగదు మాయం అవుతుందన్నారు.

- రిమోట్ యాక్సెస్ ఫ్రాడ్..

రిమోట్ స్క్రీన్ షేరింగ్ ఆప్స్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరగాళ్లు ఇలాంటి యాప్‌లను కూడా ఉపయోగించి ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించే అవకాశం ఎక్కువగా ఉన్నది. అందువల్ల ప్రభుత్వం వారు నిర్దేశించిన రిమోట్ స్క్రీన్ షేరింగ్ యాప్‌లను మాత్రమే వహించాలన్నారు.

క్రిప్టో కరెన్సీలో ఎలా డబ్బులు సంపాదించాలో టిప్స్ చెప్తామంటూ వచ్చే లింక్స్‌ను నమ్మకండని తెలిపారు. చిన్నపిల్లలకు స్మార్ట్ ఫోన్‌లను ఇవ్వకండి, వారికి దూరం ఉంచండన్నారు. అనవసరంగా మొబైల్ నందు యాప్‌లను ఇన్స్టాల్ చేయకండన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడిన ప్రజలు ఎవరైనా మానసికంగా మదన పడకుండా నిర్భయంగా తిరుపతి సైబర్ క్రైమ్ పోలీసు వారికి నేరుగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. లేదా 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. లేదా ఎన్‌సిఆర్‌పి పోర్టల్ నందు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి ప్రజలకు సూచించారు.

గంజాయి, గ్లాంబ్లింగ్, సారాపై ఉక్కుపాదం మోపండి

ఫిర్యాదుదారులకు పోలీస్‌స్టేషన్ అండగా వుండాలి-ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశం

పుత్తూరు, డిసెంబరు 14 ప్రభాతవార్త : సమాజంలో గ్లాంబ్లింగ్, గంజాయి, నాటు సారా వినియోగం వంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని తిరుపతి ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం ఆయన పుత్తూరు సబ్ డివిజన్ కార్యాలయం, పుత్తూరు అర్బన్, రూరల్, వడమాలపేట పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేసి స్టేషన్ హౌస్ ఆఫీసర్, సిబ్బంది పనితీరును సమీక్షించారు. జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆఫీసులు, స్టేషన్లలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న కేసుల దర్యాప్తునకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని సూచించారు. మహిళా సంబంధిత నేరాల పట్ల వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో అప్పలాయిగుంట, కైలాసకోన వంటి పుణ్యక్షేత్రాల సందర్శనకు వచ్చే యాత్రికుల క్షేమం కోసం జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని ఎస్‌హెచ్‌ఒలకు నిర్దేశించారు. అలాగే ఈ ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా విజిబుల్ పోలీసింగ్ పెంచి పర్యాటకులకు రక్షణ కల్పించాలన్నారు. పోలీసు అధికారులు తరచుగా గ్రామ స్థాయిలో పర్యటించి గ్రామ సభలు ఏర్పాటు చేసి స్థానికంగా గ్రూపు తగాదాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఇన్‌ఫార్మర్ల వ్యవస్థను ఏర్పాటు చేసుకుని నిరంతరం అప్రమత్తంగా వుండాలన్నారు.వాహనాల తనిఖీ నిర్వహించి ఎర్రచందనం, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా వుంచడమే కాకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో నేర నివారణకు ఇ-బీట్ వ్యవస్థను బలోపేతం చేసి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత చిన్న సమస్యగా వున్నపుడే ఇరు పక్షాలను పిలిచి, మాట్లాడి రాజీ చేయడం ద్వారా నేరం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో విధుల్లో మానవతా ధృక్పథంతో నిక్కచ్చిగా వుంటూ, స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ ఫిర్యాదుదారులకు ధైర్యాన్ని కలిగించాలన్నారు. స్టేషన్లలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది బాలికలు ఎదుర్కొంటున్న ఈవ్ టీజింగ్, గుడ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టం వంటి విషయాలపై విద్యా సంస్థలు, పారిశ్రామిక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. బాలికల పట్ల ఉపాధ్యాయుల ప్రవర్తనపై ఆరా తీయాలన్నారు. అనంతరం నారాయణవనం, వడమాలపేట పోలీస్‌స్టేషన్ల సిబ్బందితో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పుత్తూరు డిఎస్పీ శ్రీనివాసరావు, శిక్షణ డిఎస్పీ సింధుప్రియ, సిఐలు చంద్రశేఖర్ పిళ్లై, లక్ష్మీనారాయణ, ఎస్ఐలు పరమేశ్ నాయక్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.